RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 157 | ఆదివారం18 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# సీజేపీ నిరసన వేళ డీఎంకే కీలక భేటీ..

## మూడో కూటమి దిశగా అడుగులు.!

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)కు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో డీఎంకే కీలక సమావేశానికి సిద్ధమైంది. ఆ పార్టీ అధినేత, తమిళనాడు మాజీ సీఎం ఎంకే.స్టాలిన్ అధ్యక్షతన నేడు(శనివారం) చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంపీలు భేటీ కానున్నారు. ఇందులో 'సర్', నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు సహా భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.'సర్' వ్యతిరేక పోరాటంలో భాగంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి ప్రత్యామ్నాయంగా మరో కూటమి ఏర్పాటు దిశగా డీఎంకే ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.







## 'బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడింది'.. మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు

బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు అలవాటు పడిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శనివారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. బీజేపీ విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రతిసారీ విదేశీ శక్తులను తెరపైకి తెస్తోందని మండిపడ్డారు. చైనా భూ ఆక్రమణపై మాట్లాడే దమ్ము మోదీకి లేదన్నారు. రోహింగ్యాల పేరుతో దేశ ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. దొరికితే దొంగ అన్నట్లుంది బీజేపీ తీరు అంటూ మండిపడ్డారు. ఈడీ దాడులు కేవలం ప్రతిపక్ష పార్టీ నేతలపైనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు.

2




## 'ఫుట్‌పాత్ ఏర్పాటు చేయకపోతే ధర్నాకు దిగుతాం'.. సుప్రీంకోర్టు హెచ్చరిక

ఢిల్లీ అధికార యంత్రాంగంపై సుప్రీం కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టు వద్ద పాదచారుల కోసం ఫుట్‌పాత్, రోడ్డు దాటేందుకు క్రాసింగ్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. త్వరలోనే ఆ సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణలోగా ఏర్పాటుచేయకపోతే.. తామే అక్కడ స్వయంగా ధర్నాకు దిగుతామని న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ కేవీ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం హెచ్చరించింది.

2



2

## రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం.. మినీ బస్సు ప్రమాదంలో 8 మంది మృతి..

రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోటా జిల్లాలోని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణికులతో వెళ్తున్న మినీ బస్సు అదుపుతప్పి లోతైన కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా, 17 మంది గాయపడ్డారు. శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది (

## 13 కోట్ల ఓట్లను తొలగించారు.. మోదీ సర్కార్‌పై మధుయాష్కి ఆరోపణలు



2

ప్రస్తుతం భారతదేశం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని.. అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలని ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. 2014లో మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ రక్షణ కోసం 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించాలంటే ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ పాత్ర కీలకమని చెప్పుకొచ్చారు. పంచుకోవచ్చని పిలుపునిచ్చారు.

## మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం: డీజీపీ ఆనంద్

మాదక ద్రవ్యాల నిరోధానికి ఎన్నో చర్యలు తీసుకున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ (ఌవశ్రీఖఅస్త్రుఖఖ ఐ+రా జు ూఆఖఅఎ) వ్యాఖ్యానించారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నామని పేర్కొన్నారు. 2029 డిసెంబర్ 31వ తేదీలోగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందుకోసం ఎన్నో కార్యక్రమాలు, వ్యూహాలను మనం చూడబోతున్నామని తెలిపారు. డ్రగ్స్ హానికరమని.. ఇవి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు డీజీపీ పిలుపునిచ్చారు.



2



2

## హౌతీలపై పోరులో ఇజ్రాయెల్ సాయం తీసుకోవాలి.. సౌదీకి ట్రంప్ సూచన

# ప్రముఖ న్యాయవాది సన్నీ కుమార్ కు డి.ఎస్.పి కిషోర్ కుమార్ పరామర్శ



(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని న్యాయవాది సన్నీ కుమార్ తండ్రి కొద్ది రోజుల క్రితం అకాల మృతి చెందిన విషయం తెలుసుకున్న ములుగు జిల్లా డీఎస్పీ బి .కిషోర్ కుమార్ న్యాయవాది సన్నీ కుమార్ ను ఆత్మకూరు మాజీ ఉప సర్పంచ్ తనుగుల జంపయ్య ను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు . ఆ కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు తనుగుల సాంబయ్య డేవిడ్ రాజు దశాబ్దాలుగా జిల్లా కోర్టులో సేవలందించే వారన్నారు. కార్యక్రమంలో తనునుల సందీప్ బొల్లె శ్రీనివాస్ సాంబయ్య కోగిల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్టకాళ్ళ బోడు మట్టి తవ్వకాన్ని నిలిపివేయాలి: ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్

(ఆత్మకూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

పర్యావరణాన్ని, వృక్ష సంపదను మరియు వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పిట్టకాళ్ళ బోడు మట్టి తవ్వకానికి ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. నాగపూర్ నుండి విజయవాడకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి పనుల కోసం పిట్టకాళ్ళ బోడు నుండి మట్టిని తరలిస్తుండగా గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నేతలు అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ... ఆత్మకూర్ మండలంలోని పెద్దాపూర్ శివారు అక్కంపేట-నాగయ్యపల్లి గ్రామాల సరిహద్దులో గల సర్వే నంబర్ 950 లో 9 ఎకరాల 35 గుంటల విస్తీర్ణంలో పిట్టకాళ్ళ బోడు విస్తరించి ఉందన్నారు. ఇది కేవలం మట్టి, రాళ్ళ దిబ్బ మాత్రమే కాదని, మూడు గ్రామాల పర్యావరణానికి గుండెకాయ లాంటిదని పేర్కొన్నారు. అనేక రకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులకు ఇది నిలయంగా ఉంటూ సహజ వనరుల కేంద్రంగా విరాజిల్లుతోందని తెలిపారు. 2012లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ పచ్చతోరణం కింద ఇందులో నుంచి 6 ఎకరాలను దళిత వితంతువులకు పండ్ల తోటల పెంపకం కోసం



కేటాయించిందని, మిగిలిన స్థలంలో నాగయ్యపల్లి గ్రామ బీసీ స్మశాన వాటిక మరియు డంపింగ్ యార్డ్ నిర్మించారని వివరించారు.

పర్యావరణానికి తీవ్ర విఘాతం:

హైవే రోడ్డు నిర్మాణం కోసం ఈ బోడును తవ్వేస్తే భూగర్భ జలాలు అడుగంటి, భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని కాలుష్యం పెరుగుతుందని, భవిష్యత్తు తరాల మనుగడకు పెనుముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. అభివృద్ధి పేరుతో సహజ వనరులను విధ్వంసం చేయడం తగదని, రోడ్డు నిర్మాణానికి అవసరమైన మట్టి కోసం సమీపంలోని చెరువులను పూడిక తీత రూపంలో వాడుకుంటే రైతులకు, రహదారి నిర్మాణానికి రెండింటికీ ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, సంబంధిత అధికారులు, మూడు గ్రామాల ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మట్టి తవ్వకాలను నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ పోగుల సుకునాకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేరేళ్ళ బస్వారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జినుక అశోక్, గ్రామ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గిన్నారపు భాస్కర్, అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకుడు మాదాసి దేవరాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మాదాసి ఎర్ర సూరయ్య, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు మాదాసి కృష్ణ, గ్రామ అధ్యక్షుడు మాదాసి రాజు, సామాజిక కార్యకర్త మాదాసి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ -- ఎడిషన్ 2 । 10కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, జీడబ్ల్యూఎంసీ కమిషనర్



(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఫిట్‌నెస్ మరియు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, యువ నాయకులు శ్రీ విష్ణు రెడ్డి నేతృత్వంలో "ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ -- ఎడిషన్ 2" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హయగ్రీవాచారి మైదానంలో ఏర్పాటు చేసిన 10 కిలోమీటర్ల పరుగును ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మరియు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ శ్రీ వెంకన్న జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

# నల్లగొండ పోలీస్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మహిళల ఐక్యతకు, తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ: ఎస్పీ శరత్ చంద్ర పవార్**





నల్లగొండ, అక్టోబరు 17 ( అన్వేషనేత్రం ): నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆయన సతీమణి పూజా పవార్, పోలీసు కుటుంబ సభ్యులు, మహిళా పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకతని తెలిపారు. మహిళల ఐక్యత, ఆత్మీయత, సోదరభావానికి బతుకమ్మ వేడుకలు అద్దం పడతాయని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ అనేక సందర్భాల్లో పండుగలు, కుటుంబ వేడుకలకు దూరంగా ఉండాల్సి వస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో కుటుంబ సభ్యుల సహకారం, త్యాగాలు ఎంతో విలువైనవని అన్నారు. కుటుంబ సభ్యుల మద్దతుతోనే పోలీసులు మరింత అంకితభావంతో పనిచేయగలుగుతున్నారని తెలిపారు. ఇలాంటి వేడుకల్లో పోలీసు కుటుంబాలన్నీ కలిసిమెలిసి పాల్గొనడం వల్ల పరస్పర అనుబంధం, ఐక్యత మరింత బలపడతాయని చెప్పారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఎస్పీ ఆకాంక్షించారు. పండుగలు మన జీవితాల్లో ఆనందాన్ని నింపడంతోపాటు సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ రమేష్, ప్రత్యేక విభాగం డీఎస్పీ మల్లారెడ్డి, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ మంజుల, మహిళా ఎస్ఐలు శ్రావణి, అమ్రీన్, మమత, సీఐ నాగరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, సూరపు నాయుడు, కళ్యాణ్‌రాజ్‌తోపాటు మహిళా పోలీసు సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంప్రదాయ ఆటపాటలతో సాగిన వేడుకలు పోలీసు కుటుంబాల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

# వరంగల్ అభివృద్ధికి ఐటీ టవర్ల ఏర్పాటుకు కృషి చేస్తాం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

(హనుమకొండ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

వరంగల్, హనుమకొండ నగరాలకు ఐటీ టవర్ల ఏర్పాటు కోసం అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి, రానున్న రోజుల్లో వాటిని ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరంలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన "ట్రై సిటీస్ హాఫ్ మారథాన్" (ఎడిషన్-2)ను ప్రారంభించిన అనంతరం... మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించారు.

ప్రత్యేక పూజలు మరియు రథ ప్రారంభోత్సవం:

తొలుత ప్రసిద్ధ శ్రీ పద్మాక్షి అమ్మవారిని దర్శించుకుని హోమపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమా రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ నగర ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే శ్రీ భద్రకాళి అమ్మవారి రథ నిర్మాణ పనులు పూర్తికావడంతో, ఆలయ అధికారులు మరియు అర్చకుల ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు ఆచరించారు. అనంతరం రథాన్ని ముందుకు లాగి లాంఛనంగా ప్రారంభించారు. మాడవీధుల్లో ఊరేగింపునకు సిద్ధమైన అమ్మవారి రథం ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.

అనంతరం ప్రముఖ శైవక్షేత్రమైన వేయిస్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వరంగల్ నగరం చారిత్రక కట్టడాలు, ప్రాచీన ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయమని మంత్రి కొనియాడారు. ఈ ప్రాంత వారసత్వ సంపదను పరిరక్షిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.

ఐటీ టవర్ల ఏర్పాటుపై హామీ: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేసిన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు వరంగల్, హనుమకొండ నగరాల్లో ఐటీ టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో భాగంగా ఆయా ఆలయాల అధికారులు, ప్రధాన అర్చకులు మరియు పురోహితులు మంత్రికి, ఎమ్మెల్యేకు ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.



# అడ్డగూడూరు గ్రామపంచాయతీ లో అవకతవకలు,అవినీతి ఆరోపణ,అధికార దుర్వినియోగం గురించి జిల్లా కలెక్టర్ మరియు డీపీవో గార్లకు ఫిర్యాదు చేసిన

**గ్రామ పౌరుడు బాలెంల నరేందర్ మహారాజ్ టీవీఎన్స్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు**

అడ్డగూడూరు గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా అవినీతి ఆరోపణ అవకతవకలు వారాంతపు సంత యొక్క వేలానికి సంబంధించి అప్పటి కార్యదర్శి మరియు ప్రస్తుత సర్పంచ్ అని చెలామణి అవుతున్న వారి మీద ఏ విధంగా అయితే సోషల్ మీడియాలో ఆరోపణలు వచ్చాయో దానిలో భాగంగానే పూర్తి ఆధారాల సేకరించి గ్రామపంచాయతీ సంబంధించిన నిధులు రికవరీ విషయంలో అలసత్వం వహించి అధికార దుర్వినియోగం పాల్పడిన సెక్రటరీ మీద




మరియు ఆరు నెలల నుండి కాలయాపన చేసి డబ్బులు రికవరీ చేయడంలో విఫలమై గ్రామ సర్పంచిగా చలామణి అవుతున్న వాళ్లపై కలెక్టర్ గారు మరియు జిల్లా పంచాయతీ శాఖ అధికారి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి విషయం పైన కలెక్టర్ గారు మరియు డిపిఓ గారు పూర్తిస్థాయిలో విచారణ చేపడుతందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ విషయంలో ఎవరైనా అది ఏదైనా గాని అవినీతికి పాల్పడితే పంచాయతీరాజ్ చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడుతుందని చెప్పారు

# పేదరికం సహజమా మానవ తప్పిదమా .. పనికర కృష్ణ బహుజన

**అక్టోబర్ 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం**



ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అద్భుతమైన పురోగతిని సాధిస్తుందని అంతరిక్ష పరిశోధనల వరకు సరిహద్దులను దాటుతుందని సంపద సృష్టించే సామర్థ్యం పెరుగుతుందని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఈ అభివృద్ధి ఫలాలు సంపద ఎవరికి అందుతున్నాయి కోట్లాదిమంది ప్రజలు ఆకలి, నిరుద్యోగం, అనారోగ్యం, విద్యా అవకాశాల కొరతతో పోరాడుతూనే ఉన్నారు కదా

ఒక దేశ అభివృద్ధిని సంపద సృష్టి తో మాత్రం కొలువలేం. ఆ సంపద ప్రజల జీవితాల్లో ఎంత భద్రత సృష్టించింది? ఎంతమందికి ఆకలి నుండి విముక్తి కల్పించింది? ఎంతమంది పిల్లలకు విద్య అందించింది? ఎంతమంది కుటుంబాలకు ఆరోగ్యం, నివాస భద్రత కల్పించింది? ఎంతమందికి వివక్షత లేకుండా గౌరవంగా జీవించే అవకాశం ఇచ్చింది? ఒక వ్యక్తి తన శ్రమకు తగిన వేతనం పొందలేక పోతే, ఒక విద్యార్థి పేదరికం కారణంగా చదువు మానేస్తే, ఒక కుటుంబం వైద్య ఖర్చులతో అప్పుల పాలైతే, ఒక మహిళకు ఆర్థిక స్వాతంత్రం లేకపోతే,ఈ సమస్యలను వ్యక్తిగత దుస్థితిగా మాత్రమే చూడకూడదు ఆ పరిస్థితులను మార్చవలసిన ప్రభుత్వాలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, బాధ్యతలను గుర్తించాలి. పేదరిక నిర్మూలనకు అవసరమైన మార్పులు ప్రభుత్వాలు వెంటనే చేపట్టాలి

ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, పోషకాహారం, ప్రాథమిక వైద్యం, అందుబాటులో ఉండాలి. శ్రమించే ప్రజలకు గౌరవప్రదమైన వేతనాలను సురక్షితమైన పరిస్థితులు, సామాజిక బాధ్యత కల్పించాలి, మహిళలు, గ్రామీణ కార్మికులు, చిన్న రైతులు, సంగటిత రంగాకార్మికులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు వనరులు, ఉపాధి, నిర్ణయాధికారంలో సమాన అవకాశాలు కల్పించాలి, పేదరిక నిర్మూలన పథకాలలో పారదర్శకత, జవాబుదారితనం, ప్రజల భాగస్వామ్యం పెరగాలి. వరదలు, కరువులు, తీవ్రమైన కాలుష్యం, వంటి పర్యావరణ ప్రమాదాల వల్ల పేద కుటుంబాలు మరింత నష్టపోకుండా సామాజిక రక్షణ వ్యవస్థలను బలోపితం చేయాలి.

అప్పుడే పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి నిజమైన అర్థం ఏర్పడుతుంది.

పనికిర కృష్ణ బహుజన జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రం

### నకిరేకల్ నియోజకవర్గం

చిట్యాల కనకదుర్గ అమ్మవారి రథోత్సవాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిట్యాల పట్టణం, శ్రీ కనకదుర్గ ఆలయం, అమ్మవారి రథోత్సవాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఘనంగా ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గారు, కొబ్బరికాయ కొట్టి రథాన్ని లాగి రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ



ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కనకదుర్గ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'సర్' తనిఖీలో ముస్లిం ఓటర్లే టార్గెట్?



ఢిల్లీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించిన 'తార్కిక అసంగతి' (లాజికల్ డిస్క్రెపన్సీ) అనే వర్గీకరణపై ఇప్పుడు తీవ్రమైన చర్చ జరుగుతోంది. దీనిపై ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన డేటా విశ్లేషణ ప్రకారం తనిఖీకి అధికంగా ముస్లిం ఓటర్లే ఎంపికయ్యారనే పరిస్థితి కనిపించింది. కేవలం కొంతమందిని జాబితానుంచి మినహాయించడం కాకుండా ఉద్దేశపూర్వకంగా ముస్లింలను లక్షంగా చేసుకుని రూపకల్పన చేశారన్న తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఢిల్లీ ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్లలో ముస్లింల వాటా 13.6 శాతం ఉండగా, తార్కిక అసంగత జాబితా కింద గుర్తించిన ఓటర్లలో ముస్లింల వాటా 20.3 శాతం ఉండటం గమనార్హం. 'సర్' ప్రక్రియలో ఓటరు వివరాలు, చిరునామా, కుటుంబ సంబంధాలు, పాత ఓటర్ల జాబితాతో సరిపోల్చడం తదితర విధానాలు ఉంటాయి. ఇక లాజికల్ డిస్క్రెపన్సీ ప్రక్రియలో ఓటరు రికార్డు లోని కొన్ని వివరాలు సాఫ్ట్‌వేర్ నిర్ణయించిన ప్రమాణాలకు సరిపోలడం లేదని గుర్తించడం జరుగుతుంది, ప్రతి వెయ్యిమంది ముస్లిం ఓటర్లలో 318 మంది ఫ్లాగ్ కాగా, ముస్లిమేతర ఓటర్లలో ప్రతి వెయ్యిమందిలో 197 మంది ఫ్లాగ్ అయ్యారని నివేదిక అంచనా వేసింది ఫ్లాగ్ అంటే ఆ వ్యక్తి అనర్హుడని, లేదా ఆయన ఓటు తొలగించబడిందని అర్థం కాదు. ఇది అదనపు పరిశీలన అవసరమని సూచించే గుర్తు మాత్రమే, దీని బట్టి ముస్లిమేతర ఓటర్లతో పోలిస్తే 60 శాతం అధిక రేటుతో ముస్లిం ఓటర్లు ఫ్లాగ్ అయ్యారని అంచనా. ఇక సర్ ప్రక్రియలో కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన అసమానతలు గుర్తించే విధానం ఏకపక్షంగా ఉంటోంది. కుటుంబ పరిమాణం లేదా పిల్లల వయస్సులకు సంబంధించిన ఐదు కారణాలతో ఫ్లాగ్ అయిన సుమారు 6.75 లక్షల ఓటర్లలో దాదాపు 30 శాతం మంది ముస్లింలని నివేదిక పేర్కొంది. ఇది ముసాయిదా జాబితాలో ముస్లింల వాటా 13.6 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. ఓటరు అర్హతకు ఈ ప్రమాణాలు దేనితో సంబంధం లేదు. ఒక వ్యక్తి ఓటరుగా ఉండాలంటే అతను లేదా ఆమె భారతీయ పౌరుడై, కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. సంబంధిత నియోజకవర్గంలో నివసిస్తూ ఉండాలి. లాల్‌బాబు హుస్సేన్ కేసు (1998) ప్రకారం గతంలో ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఆ వ్యక్తి పేరు ఉంటే అతను భారతీయ పౌరుడే అని నిరూపించుకునే సాక్షంగా ఉపయోగపడుతుంది. అటువంటి వ్యక్తి పేరును ఎలాంటి విచారణ జరపకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదు. డిజిటల్ విద్యలో టీ-శాట్ విప్లవం ఒక ఓటరుకు ఎంతమంది పిల్లలు ఉన్నారు? తల్లిదండ్రుల వయస్సు, పేర్ల లోని అక్షరాల స్పెల్లింగ్‌లో తేడాలు ఉన్నాయా? తదితర అనుమానాలకు ఓటరు అర్హతతో సంబంధం లేదు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన 2023 ఓటర్ల జాబితా మార్గదర్శకాల్లోనూ, 2002 03 సంవత్సరాల్లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ లోనూ ఇలాంటి అంశాలను పరిశీలించాలనే నిబంధనలు ఏవీ లేకపోవడం ప్రత్యేకంగా గుర్తించవలసి ఉంది. బీహార్‌లో సర్ ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఓటర్ల నమోదు, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ దశల్లో కొన్ని లోపాలు జరిగాయి. అయితే మతం ఆధారంగా ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా వివక్ష చూపించినట్టు ఆధారాలు లేవు. అయితే ఆ పత్రిక అంచనా ప్రకారం బీహార్‌లో సర్‌కు ముందున్న ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వారిలో సుమారు 18.4 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ఇది 2011 జనాభా లెక్కల ప్రకారం బీహార్‌లో ముస్లింల జనాభా వాటా 17.7 శాతానికి దగ్గరగా ఉంది. ఈ విధానంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్న ఓటర్లను కూడా స్పష్టంగా వివరించని ప్రమాణాల ఆధారంగా గుర్తించి తనిఖీ కోసం 'ఫ్లాగ్' చేశారు. అంటే 'అదనపు పరిశీలన అవసరం' అని ముద్రవేశారు. ఈ గుర్తింపు ఎన్నికల సంఘం ఉపయోగించిన 'వఎఐఅవ్' (ఇసిఐఎన్ఇటి) సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగింది. చట్ట ప్రకారం ఓటర్ల నమోదుకు బాధ్యత వహించే ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఇఆర్ఒ) ఈ తనిఖీకి ఎవరిని ఎంపిక చేయాలనే నిర్ణయం తీసుకోకపోవడం వారు ఎంతవరకు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారో తెలుస్తుంది. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఉన్నవారినే స్పష్టం లేని ప్రమాణాల ఆధారంగా సాఫ్ట్‌వేర్ ద్వారా అనుమానాస్పదంగా గుర్తించిన ఫలితంగా సుమారు 27లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో 22లక్షల మంది అప్పీలు చేసుకున్నప్పటికీ, ఓటు వేయడానికి గడువు ముగిసే సమయానికి కేవలం 1607 మంది ఓటర్లు మాత్రమే తిరిగి జాబితాల్లో చేర్చబడ్డారు. సెప్టెంబర్ నాటికి పరిష్కరించిన 1.26 లక్షల అప్పీళ్లలో దాదాపు 93 శాతం కేసుల్లో సంబంధిత ఓటర్లను తిరిగి జాబితాల్లో చేర్చారు. అంటే ఎన్నికలకు ముందుగానే భారీ ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేసినట్టు స్పష్టమవుతుంది. తొలగించబడిన వారిలో ముస్లింల శాతమే ఎక్కువగా కనిపిస్తోంది. ఇదే ప్రక్రియను ఇప్పుడు సర్ మూడో దశకు విస్తరించారు. ఇందులో ఢిల్లీ ఉంది. ఢిల్లీలో కూడా ముస్లిం ఓటర్ల పట్ల పక్షపాతం కనిపిస్తోంది. ఎన్నికల చట్టంలో ఎలాంటి ఆధారం లేని, ఏకపక్ష ప్రమాణాలతో సాగుతున్న ఈ సర్ ప్రక్రియ వల్ల కొన్ని వర్గాల పట్ల వివక్ష కనిపిస్తోందన్న ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. ఢిల్లీ సర్ ప్రక్రియపై సుప్రీం కోర్టు కూడా అనేక అనుమానాలు లేవనెత్తింది. అదనపు తనిఖీలు అవసరమా అని ప్రశ్నించింది. తార్కిక అసంగతి ఏమిటో, దాన్ని సరిచేయడానికి ఏ పత్రాలు అవసరమో స్పష్టం చేయాలని సూచించింది.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండిస్టీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండిస్టీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్టంగా రెండేళ్లు

కంపెనీలో 10-15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్టంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎన్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎన్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# యాదగిరిగుట్టలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు










మహిళల ఆటపాటలతో మార్మోగిన యాదగిరిగుట్ట పట్టణం.. వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల అనితయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణి భారత్ గౌడ్, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారు హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి వేడుకల్లో పాల్గొన్నారు. బంజారా సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో అందించిన ఇందిరమ్మ చీరలను ధరించి మహిళలు వేడుకల్లో సందడి చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. తెలంగాణ జానపద కళలు, సంప్రదాయ నృత్యాలు, మహిళల ఆటపాటలతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది. సుమారు 2,000 మంది మహిళలు ఈ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ వేడుకల్లో బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత గారు మంచి చీరలను మహిళలకు పంపిణీ. చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల గౌరవాన్ని చాటిచెప్పే ఈ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ వివిధ పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. మహిళలకు ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనాలు అందించడంతో పాటు, వారి కుటుంబాల అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ప్రత్యేకమైనదని, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ కుటుంబ, సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, సంతోషాన్ని పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకలు మహిళల కోలాహలం, సంప్రదాయ నృత్యాలు, పూల బతుకమ్మల అందాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సుమారు రెండు వేల మంది మహిళల భాగస్వామ్యంతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు బీజేపీ సంపూర్ణ మద్దతు: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

(వరంగల్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

కోవిడ్ విపత్కర కాలంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలు అందించిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుపైకి నెట్టిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వరంగల్ పోచమ్మమైదాన్ కూడలిలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరానికి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుతో పాటు వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవి కుమార్, బీజేపీ వరంగల్ జిల్లా మెడికల్ సెల్



కన్వీనర్ డాక్టర్ వి. నరేష్ కుమార్ హాజరై తమ పార్టీ తరఫున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని 17,000 మంది ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం:

కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందువరుసలో నిలిచి పోరాడిన కోవిడ్ వారియర్స్, ఎన్‌హెచ్‌ఎం వైద్యులు మరియు సిబ్బంది నేడు తమ భవిష్యత్తు కోసం రోడ్డెక్కి సమ్మె చేయాల్సి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని డాక్టర్ కాళీ ప్రసాద్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజా ప్రభుత్వం' అని చెప్పుకుంటున్న ఈ పాలకులు 17,000 మంది ఉద్యోగుల కుటుంబాల పొట్టగొడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు మరియు వారి రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్చలు జరపాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

ఈ సంఘీకార కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, సంగెం మండల అధ్యక్షుడు దామెరఉప్పుల చంద్రమౌళి, దేశాయిపేట మండల అధ్యక్షుడు విప్ప సుధాకర్, శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, బీజేపీ నాయకులు మల్లికార్జున్ మరియు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు, వైద్యులు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులో స్పష్టంగా నంబర్ ఉన్నా... ఫోన్ డిజిట్లు మార్చి కేసులను పక్కదారి పట్టిస్తున్న పోలీసులు!

బాధితుడి నంబర్ 8520861565 కి బదులుగా కావాలనే 8502861565 అని రాసి పిటిషన్ల ముగింపు!

సీపీ గారే స్వయంగా స్క్రీన్ షాట్ పంపి ప్రశ్నించగా... "అది నా నంబర్ కాదని" వాస్తవాన్ని వెల్లడించిన బాధిత విలేకరి!

గతంలో పిలిచి విచారించి, స్టేషన్ కాపీలు తెప్పించినా... విచారణ పూర్తి చేయకుండానే తప్పుడు రిపోర్టులు!

ఉన్నతాధికారులనే మభ్యపెడుతూ కేసులను పక్కదారి పట్టిస్తున్న ఎస్బీ ఇంటెలిజెన్స్, స్థానిక పోలీసులపై బాధితుడి ఆగ్రహం!

(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

రాష్ట్ర పోలీసు డిపార్ట్‌మెంట్‌లోని డీజీపీ గ్రీవెన్స్ పోర్టల్‌లో బాధితులు దాఖలు చేస్తున్న పిటిషన్లపై క్షేత్రస్థాయి అధికారులతో పాటు ఎస్బీ ఇంటెలిజెన్స్ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. బాధితుడు ఇచ్చిన ప్రతీ రాతపూర్వక ఫిర్యాదులో స్పష్టంగా తన ఫోన్ నంబర్ పేర్కొన్నప్పటికీ, విచారణాధికారులు కావాలనే నంబర్ డిజిట్లు మార్చి నమోదు చేస్తూ... బాధితుడికి సమాచారం ఇవ్వకుండా కేసులను ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టిస్తున్నారు.

బాధిత విలేకరి ఇర్సడ్ల వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... పోలీసు అధికారుల పక్షపాత వైఖరిపై మరియు కేసుల దర్యాప్తులో జరుగుతున్న లోపాలపై డీజీపీ కార్యాలయంతో పాటు వరంగల్ కమిషనరేట్‌లో వరుసగా గ్రీవెన్స్ పిటిషన్లు దాఖలు చేయడం జరిగింది. తాను ఇచ్చిన ప్రతి ఫిర్యాదు పత్రంలో తన అసలు ఫోన్ నంబర్ 8520861565 స్పష్టంగా రాసి ఉన్నప్పటికీ, ఎస్బీ ఇంటెలిజెన్స్ మరియు లోకల్ పోలీస్ అధికారులు కావాలనే ప్రతీసారి రికార్డుల్లో 8502861565 అని తప్పుడు నంబర్‌ను నమోదు చేస్తున్నారు.

గతంలో కేస్ ఫార్వర్డ్ కాగానే ఎస్బీ అధికారులు బాధితుడిని పిలిచి ప్రాథమిక విచారణ జరిపారు. సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి కేస్ కాపీలు తెప్పించుకుని పరిశీలించిన తర్వాత మళ్లీ పిలుస్తామని చెప్పారు. అయితే, ఆ తర్వాత బాధితుడిని విచారణకు పిలవకుండానే, ఎలాంటి విచారణ జరపకుండానే కావాలనే తప్పుడు ఫోన్ నంబర్ (8502861565) ఆధారంగా "బాధితుడికి ఫోన్ చేస్తే కలవడం లేదు / పిటిషనర్ విచారణకు హాజరుకాలేదు" అని డీసీపీ, ఏసీపీ, ఎస్బీ అధికారులు ఉన్నతాధికారులకు అబద్ధపు నివేదికలు ఇస్తూ కేసులను పక్కదారి పట్టిస్తున్నారని బాధితుడు తీవ్రంగా ఆరోపించారు.

కమిషనర్ మేడమ్‌కే షాక్ ఇచ్చిన నివేదిక -- డిజిటల్ ఆధారాలతో నిజాలు వెలుగులోకి:




పోలీసు అధికారులు ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా వరంగల్ సీపీ ఎన్. శ్వేత ఐపీఎస్ గారే స్వయంగా బాధితుడికి స్క్రీన్ షాట్ పంపి "విచారణకు సహకరించడం లేదు" అని ప్రశ్నించారు. దానికి బాధిత విలేకరి వెంటనే స్పందిస్తూ... "మేడమ్, ఆ స్క్రీన్ షాట్‌లో ఉన్న ఫోన్ నంబర్ (8502861565) నాది కాదు. నా అసలు ఫోన్ నంబర్ 8520861565. అధికారులు కావాలనే తప్పుడు నంబర్ నమోదు చేసి నేను సహకరించడం లేదని మీకు అబద్ధపు నివేదిక ఇచ్చారు" అని ఆధారాలతో సహా సీపీ మేడమ్‌కు నిజాలు వివరించారు. దీంతో క్షేత్రస్థాయి అధికారులు ఉన్నతాధికారులనే ఎంతలా మభ్యపెడుతున్నారో స్పష్టమైంది.

ఎస్బీ ఇన్‌స్పెక్టర్ మరియు ఉన్నతాధికారులు పంపిన సందేశాలకు తాను నిమిషాల వ్యవధిలోనే స్పందిస్తూ, "నేను ప్రతి విచారణకు సిద్ధంగా ఉన్నాను" అని స్పష్టం చేసినా, స్థానిక పోలీసులు కావాలనే నంబర్లను బ్లాక్ చేస్తూ విచారణకు పిలవకుండా ఉన్నతాధికారులను మభ్యపెడుతూ కేసును పక్కదారి పట్టిస్తున్నారని నిరూపితమైంది.

ఈ అంశంపై నేరుగా వరంగల్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ గారిని సంప్రదించిన బాధితుడు, మేడమ్ గారితో జరిగిన సంభాషణ స్క్రీన్ షాట్లు, చాట్ ఆధారాలు మరియు ఫిర్యాదులో ఉన్న నిజమైన నంబర్‌ను కావాలనే 8502861565 అని మార్చి రాసి కేసులను పక్కదారి పట్టిస్తున్న ఎస్బీ ఇంటెలిజెన్స్ అధికారుల తీరును వాట్సాప్ ద్వారా చేరవేశారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అధికారులే తప్పుడు ఫోన్ నంబర్లు నమోదు చేసి కేసులను పక్కదారి పట్టిస్తే సామాన్యులకు న్యాయం ఎలా జరుగుతుందని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత విలేకరి డిమాండ్ చేశారు.

## ఆడపిల్లలను బతకనిద్దాం.. చదివిద్దాం.. ఎదగనిద్దాం

### మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి: పాలడుగు ప్రభావతి

నల్లగొండ, సెప్టెంబర్ 17 ( అన్వేషనేత్రం ):

ఆడపిల్లల జననాన్ని గర్వంగా స్వాగతించాలని, బాలికలకు నాణ్యమైన విద్య అందించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనతోపాటు రాజకీయ, సామాజిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. 'ఆడపిల్లలను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం' అనే నినాదంతో శనివారం సాయంత్రం నల్లగొండ జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం ఎదుట ఉన్న మున్సిపల్ పార్కులో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో సందడి చేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళల ఐక్యతను చాటిచెప్పే గొప్ప పండుగ అని ప్రభావతి అన్నారు. పండుగ సంబరాలతోపాటు మహిళల హక్కులు, బాలికల భవిష్యత్తు, సమానత్వంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ఆడపిల్ల పుట్టిందని బాధపడకుండా ప్రతి కుటుంబం గర్వంగా స్వాగతించాలని, బాలికలకు పౌష్టికాహారం, మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య అందించాలని కోరారు. వారి ఆశయాలను గుర్తించి, లక్ష్యాల సాధనకు తల్లిదండ్రులు అండగా నిలవాలని అన్నారు. బాల్యవివాహాలు, లింగవివక్ష వంటి సామాజిక దురాచారాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



విద్య, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమలు, రాజకీయాలు, క్రీడలు, సాంకేతిక రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నప్పటికీ వారిపై దాడులు, వేధింపులు, వివక్ష కొనసాగడం ఆందోళనకరమని ప్రభావతి పేర్కొన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంతోపాటు గౌరవప్రదమైన జీవనం సాగించే పరిస్థితులను ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసి, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వారి ప్రాతినిధ్యాన్ని పెంచాలని కోరారు. మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేలా కుటుంబాలు, సమాజం సహకరించాలని, మహిళల అభివృద్ధితోనే సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

మహిళలపై హింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, గృహహింసను అరికట్టేందుకు చట్టాలను సమర్థంగా అమలు చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ప్రభావతి డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో భద్రత, సమాన వేతనం, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. భవిష్యత్తు తరాల్లో సమానత్వ భావాలను పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపైనా ఉందని పేర్కొన్నారు. బాలికలను చదివించి, వారి ప్రతిభను గుర్తించి, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగల వ్యక్తులుగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ స్ఫూర్తితో మహిళల ఐక్యతను బలోపేతం చేసి, హక్కుల సాధన, లింగ సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఉద్యమించాలని కోరారు.

పాల్గొన్నవారు ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శులు చానబోయిన నాగమణి, పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి, గోలి వెంకటమ్మ, బొల్లేపల్లి మంజుల, జిల్లా ఉపాధ్యక్షులు మేకల వరుణ, పుప్పాల పుష్ప, గుండగోని అలివేలు, లక్ష్మి, శ్రీవాణి, భాగ్యలత, స్రవంతి, అక్షయ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(పరకాల - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 17, 2026)

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ, ఆత్మకూర్ మరియు దామెర మండలాలకు చెందిన 154 మంది నిరుపేద మైనారిటీ మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన కుట్టు మిషన్లను ఆయన ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మైనారిటీ మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఆధునిక కుట్టు మిషన్లపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

పరకాల పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 2 కోట్లతో షాదీఖానా పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధిని విస్మరించి, అందినకాడికి దోచుకుంటూ సంపాదనే ధ్యేయంగా పాలన సాగించారని విమర్శించారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా యోజన కింద 100 శాతం సబ్సిడీతో రూ. 1 లక్ష విలువైన ఈ-మోపెడ్ బైక్‌లను అందిస్తున్నామని తెలిపారు. అలాగే మైనారిటీ స్టడీ సర్కిల్ కెరీర్ కౌన్సిల్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇస్తూ, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.







**నకిరేకల్ / నోముల**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని శ్రీ దుర్గామాత ఆలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**నకిరేకల్/ మున్సిపాలిటీ**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ పట్టణం,6వ వార్డు (తిప్పర్తి రోడ్డు) నందు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు దర్శించుకుని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు,కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మండపం దగ్గర నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**నకిరేకల్**

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం వెల్లంకి గ్రామం, శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న 28వ వార్షికోత్సవ శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవాలకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గత 27 ఏళ్లుగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను, ఎమ్మెల్యే గారు అభినందించారు.





**నకిరేకల్ మున్సిపాలిటీ /-**

15 వ వార్డుకి చెందిన దీకొండ ధనమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసి.,16 వ వార్డ్ కి చెందిన జోర్రిగల అబ్బయ్య గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు..



**నకిరేకల్ / రామన్నపేట**

నూతనంగా ఎన్నికైన ఉత్తటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి లింగయ్య గారిని శాలువాతో సన్మానించి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని కోరారు..

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల రామకృష్ణ గారు, మాజీ సర్పంచ్ జంగిలి అంజయ్య గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





**నకిరేకల్ / రామన్నపేట**

నూతనంగా ఎన్నికైన ఉత్తటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది ఈ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి లింగయ్య గారిని శాలువాతో సన్మానించి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల రామకృష్ణ గారు, మాజీ సర్పంచ్ జంగిలి అంజయ్య గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గా పెద్దిరెడ్డి గణేష్ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :17 (అన్వేషనేత్రం):**

సూర్యాపేట లో జరిగిన కవులు రచయితల సమావేశంలో సూర్యాపేట జిల్లా రచయితల సంఘం ఏర్పాటు అయింది. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ రచయితల సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నాలుగు నియోజకవర్గాల కార్యవర్గాల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు కవులు రచయితలు కలిసి శనివారం సుధా బ్యాంక్ లో సూర్యాపేట జిల్లా రచయితల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రముఖ కవి రచయిత, సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్ సూర్యాపేట జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా, ప్రముఖ కవి పిల్లల మరి పినవీరభద్రం కళాపీఠం వ్యవస్థాపకులు శీలా అవిలేను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సంఘానికి జిల్లాలోని సీనియర్ రచయిత ఆలేటి శంకర్ ను సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులుగా



బెల్లంకొండ శ్రీరాములు, గడ్డం నర్సయ్య, తుమ్మరాజా లను నియమించారు. అదేవిధంగాఉపాధ్యక్షులుగా ధర్మారి వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, ఎర్ర హరికిషన్, సంయుక్త కార్యదర్శులుగా గొడితాల వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, సరికొండ నరసింహారాజు ప్రచార కార్యదర్శిగా పబ్బతి వెంకటేశ్వర్లు,కార్యవర్గ సభ్యులుగా ముక్కామల జానకి రాములు, ఏబెల్ శశి, ఎన్ .సీ. రోజా, పూసోజు పద్మ, పోతుగంటి వీరాచారి, జిల్లేపల్లి జానయ్య, కొర్రపిడత శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్, కొండా లింగారావు, తదితరులను ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సూర్యాపేట జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక రంగంలో కవులు రచయితలను ఒక తాటిపై నడిపి సూర్యాపేట సాహిత్యరంగాన్ని సుసంపన్నం చేస్తామని నూతన వర్తమాన కవులు రచయితలకు ప్రోత్సాహం ఇస్తూ వారి రచనలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. తెలుగు భాషను సుసంపన్నం చేసే దిశగా అనేక కార్యక్రమాలు తీసుకుంటామన్నారు. కవిత్వ కార్యశాలలతో పాటు, తెలుగు భాష విస్తృతికి ఉన్నతికి తెలుగు భాషా ఉపాధ్యాయులను కలిసి కృషి చేసేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన కవిత్వ, కథా పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తామని సూర్యాపేట జిల్లా రచయితల సంఘం ఆ బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అనేకమంది కవులు రచయితలు సాహితీప్రియులు పాల్గొన్నారు.

# సంతాప సభ:

**నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండలం**

ఈ రోజు కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన లిసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జుశ వీుజ శౌరి అనురాధ( అడ్వకేట్) గారి దిశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన గౌరవ శ్రీ నేతి విద్యాసాగర్ గారు తెలంగాణ రాష్ట్ర మాజీలిశాసనమండలి చైర్మన్ లిద్దెద రవీందర్ గారు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకర బోయిన నరసింహ యాదవ్ మాజీఓజ్ఞెముక్కములశ్యామల శేఖర్ యాదవ్ సర్పంచ్ కట్టంగూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి ఐఎ౦ఎం చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి మాజీఎజూజూ జల్లాముత్తిలింగం మాజీఎజూజూ రెడ్డిపల్లి సాగర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తండు



అంజయ్య గౌడ్ కట్టంగూర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు చెరుకు యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ దుర్గయ్య మాజీఎజ్ఞెషె సత్తయ్య ఆకుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు








**నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం**

ఈరోజు కొండకింది గూడెం గ్రామం లో దేవి శరణ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమాత విగ్రహం దగ్గర పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న దైద రవీందర్ గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మీరెడ్డి ప్రవీణ్ రెడ్డి మరియు భవాని స్వాములు పాల్గొన్నారు.









**తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లామోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని సేక్రేడ్ హార్ట్ సక్రెడ్ హార్ట్ హై స్కూల్ ఉన్నత పాఠశాల మోత్కూర్ యందు జరిగిన యూత్ ఫెస్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంన్న,తుంగతుర్తి శాసనసభ్యులుగౌరవ శ్రీ మందుల సామేలు గారు ఈ కార్యక్రమంలో సినీ నటుడు బాబు మోహన్ , మోత్కూర్ మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో ధర్మారం గ్రామనికి చెందిన తిరుపతి జ్యోతి గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు

**తుంగతుర్తి నియోజకవర్గం**



ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలో ధర్మారం గ్రామంలో డంఫ్ట్ నిధుల తో నూతనంగా నిర్మించు ఎంపీపీస్ లో ప్రహరి గోడ భూమి పూజ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న , తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు గారు



# జిల్లా విజిలెన్స్ కమిటీలో వెంకటరామరెడ్డికి చోటు

## నల్గొండలో ఘనంగా సన్మానం.. పలువురు ప్రముఖుల అభినందనలు

నల్లగొండ, సెప్టెంబర్ 17 (అన్వేషనేత్రం): జిల్లా స్థాయి విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా ఎడుదొడ్ల వెంకటరామరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిల్ల మురళి, ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా ఉపసంచాలకురాలు శశికళ ఘనంగా



సన్మానించి అభినందించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రోత్సాహంతో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ బాధ్యత ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి, ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, సామాజిక న్యాయం సాధనకు మరింత కృషి చేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి జె. శేఖర్‌రెడ్డి, డీఐ రాజు, పట్టణ అధ్యక్షుడు ఆకనూరు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, రమ్యసుధ, సుమలత, గోవర్ధన్‌రెడ్డి, కిరణ్, సామాజిక సంక్షేమ శాఖ ఫోరం అధ్యక్షుడు రణదేవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ ద్వారా అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు పర్యవేక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి వెంకటరామరెడ్డి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ చారకొండకు దక్కాలని దుర్గాదేవికి అభిషేకం



గవర్నర్ కోటా ఎమ్మెల్సీ తెలంగాణ ఉద్యమ కారులు ప్రస్తుత విద్యా కమిషన్ మెంబర్ డా. చారకొండ వెంకటేశ్ కి కేటాయించాలి అని దుర్గాదేవి శరన్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నార్కట్పల్లి మండలంలో వడ్డేపల్లి నాగరాజు అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమకారులు చారకొండకి అవకాశం కల్పించాలి అని దుర్గాదేవికి పూజ కార్యక్రమం అభిషేకం నిర్వహించడం అదేవిధంగా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని కాంగ్రెస్ అధిష్టానం చారకొండ వెంకటేష్ ని ప్రకటించాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మండల కేంద్రంలోని భవానీ మాలధారులు పాల్గొన్నారు.



ఈ రోజు అనగా 17-10-2026 శనివారం సూర్యాపేట =. ఐ. ా. కార్యాలయం యదుట, శివాలయం ప్రక్కన 21,37,38 వార్డులు కలిపి ఉమ్మడి నల్గొండ-ఖమ్మం -వరంగల్ పట్ట భద్రుల వీ. ా. జ. ఎన్నికల సందర్భంగా, పట్టభద్రుల ఓటర్ నమోదు ఎజూూ ఐజూఖ కార్యాలయం 37 వ వార్డు కౌన్సిలర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బైరు శైలందర్ గౌడ్ గారు,మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, 21 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొలాగాని బాలు గౌడ్ గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ సందర్భంగా37 వ వార్డు కౌన్సిలర్ బైరు శైలందర్ గౌడ్ గారు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొలగాని బాలు గౌడ్ గార్లు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ మహాషయులు ఉమ్మడి నల్గొండ -ఖమ్మం -వరంగల్ పట్టభద్రుల వీ. ా. జ. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ూ×జజ సభ్యులు, టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో




గేలిపించాలని, గత 80 ఏళ్లుగా రాంరెడ్డి కుటుంబమ్ ప్రజాసేవకు అంకితమైన కుటుంబం అని, వీ. ా. జ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు విద్యావేత్త, పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తారు, పట్టభద్రుల సంక్షేమానికి, కృషి చేస్తారణి, తేలిపినారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం గారు, మరియు 21,37,38వార్డుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర.. రంగారెడ్డి గూడెంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

## రూ.2.10 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ కేంద్రం ఏర్పాటు

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా..

## మహిళా సమాఖ్య భవనమూ ప్రారంభం

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**నల్లగొండ /పీఏ పల్లి, అక్టోబరు 17( అన్వేషనేత్రం):**







రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. పీఏ పల్లి మండలం మేడారం గ్రామ పరిధిలోని రంగారెడ్డి గూడెంలో రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించి, మండలానికి చెందిన అర్హులైన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

రంగారెడ్డి గూడెంలో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయాలన్నది స్థానిక ప్రజలు, రైతుల పదేళ్ల కల అని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కల నెరవేరిందన్నారు. కొత్త ఉపకేంద్రం అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు అల్ప వోల్టేజీ, అధిక విద్యుత్ భారంతో తలెత్తే సమస్యలు తగ్గుతాయని తెలిపారు.

విద్యుత్ సమస్యలతో రైతులు పంటలు నష్టపోయే పరిస్థితి రాకూడదని, ఉపకేంద్రం పరిధిలోని పొలాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు.

గ్రామంలో ప్రారంభించిన మహిళా సమాఖ్య భవనం మహిళా సంఘాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. సంఘాల సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు పొదుపు, రుణాలు, స్వయం ఉపాధి అంశాలపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం కల్యాణలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా, మహిళా సంఘాలకు సౌకర్యాల కల్పన, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడం ప్రభుత్వ ప్రాధాన్యాలని బాలు నాయక్ తెలిపారు.

కార్యక్రమంలో అధికారులు, నెర్మటి సతీష్‌రెడ్డి, ఏవీ రెడ్డి, సత్యం రెడ్డి, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, ఎలుగూరి జయమ్మ, భాస్కర్‌రెడ్డి, గొంగడాల వెంకటయ్య, రాగం అంజయ్య, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మావిల్ల లక్ష్మీనారాయణ యాదవ్, ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, మద్దిమడుగు రామస్వామి, కొర్ర రాంసింగ్, మండల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.







నాగార్జునసాగర్ఏ:

ఈరోజు మాడుగుల పల్లి మండలంలోని,నారాయణపురం గ్రామం నందు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనము మరియు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన మహిళా స్వయం సహాయక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు,ఎలక్ట్రానిక్ మీడియా,గ్రామ వార్డ్ మెంబర్లు,గ్రామ ఉపసర్పంచ్,గ్రామ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాప్రతినిధులు మరియు మండల నాయకుల తో పాటు కలిసి హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలలో నూతన భవనాలను ప్రారంభించిన,

స్థానిక శాసనసభ్యులు,
గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.




# సీనియర్ జర్నలిస్ట్ ప్రభ వెంకన్నని పరామర్శించినూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్????





**చనాగార్జునసాగర్ నియోజకవర్గం**

త్రిపురారం మండల పరిధిలోని అంజనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు.. ప్రభ వెంకన్న మాతృ మూర్తి గుండెపూరి రాములమ్మ గారు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్నూా.ఖ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారు వారి నివాసానికి వెళ్లి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి.. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లికందుల వెంకటేశ్వర్లు (ఖఝ్, కృష్ణ,మడుపు విజయ్ కుమార్, కాంటెస్టెడ్ సర్పంచ్ గడ్డం కోటయ్య కుర్ర లింగయ్య యాదవ్, రాగం సైదులు, కుర్ర శ్రీను, బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి,రావుల రాముయాదవ్, లింగస్వామి యాదవ్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు,

నకిరేకల్ / కేతేపల్లి



కేతేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్నా అశోక్ గారి జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొని . కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

## మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ- ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్‌కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు. అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




## వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## అతనికి నేను ఓకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు. అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.






Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434